ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.07.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలోని 35 కార్పోరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది.
2. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.
3. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు
4. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు, తెలంగా ఏర్పాడ్డాక కూడా ఉపయోగపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

Chairmen's

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకంపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మార్చి 15నే జీవో విడుదలైంది. అయితే, ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆగిన ఛైర్మన్ల నియామకపు ఉత్తర్వులను ప్రభుత్వం తాజాగా ఈరోజు తిరిగి విడుదల చేసింది. మొత్తం 35 మంది ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కాసుల బాలరాజు, విత్తనాభివృద్ధి ఛైర్మన్‌గా అన్వేష్‌రెడ్డి, ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా జంగా రాఘువరెడ్డి, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా నాగేశ్వర్‌రావు, రాష్ట్ర సహకార సంఘం ఛైర్మన్‌గా మానాల మోహన్‌రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్స్య సహకార సమాఖ్య ఛైర్మన్‌గా మెట్టు సాయికుమార్‌ను నియమించింది.

(PN)

CM - Irrigation

అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా వేగంగా ఆయకట్టుకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గోదావరి పరీవాహకంలోని నీల్వాయి ప్రాజెక్టు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టుల పరిధిలో మిగిలిపోయిన పనులను చేపట్టాలని సూచించారు. నీల్వాయి ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి ఎత్తిపోతల పథకం కింద నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశతో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుందని అధికారులు పేర్కొన్నారు.  దాదాపు 241 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ద్వారా 48వేల ఎకరాలకు ఈ ప్రాజెక్టుల కింద వేగంగా సాగునీరు అందించవచ్చునని తెలిపారు.

(shankar)

Siricilla

ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణులకు సమీప ప్రాంతాల్లోనే మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగ నిర్ధారణ పరీక్షలతో పాటు ఉచితంగా మందులు ఇస్తున్నామని పేర్కొన్నారు.

(PTC)

MGM hospital

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలలోపే విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా ఇటీవల వరుసగా రెండు రోజులు ఎంజీఎం ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల నేపథ్యంలో అధికారుల సమయపాలన పైన, విధులకు హాజరుకాని వైద్యులు, సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఎం జి ఎం వైద్యాధికారి చంద్రశేఖర్ ప్రతి ఒక్కరు కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశాలు ఇచ్చారు.

(PTC)

WARANGAL

వరంగల్ జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 18 ఏళ్లు పైబడిన వారికి బీసీజీ టీకా అందించే కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటి సర్వే నిర్వహించి రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న

వారి పైన ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. బీసీజీ టీకాలను ఇవ్వవలసిన వారిని గుర్తించే కార్యక్రమం ప్రస్తుతం కొనసాగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు.

(PTC)

YS జయంతి:

అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, YS రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, కాంగ్రెసు పార్టీ ప్రముఖులు పలు కార్యక్రమాల్లో పాల్గొని ఆయనకు పుష్పాంజలి ఘటిస్తున్నారు. హైదరాబాద్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం - గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో YS చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, YS అందించిన సేవలు పార్టీ నాయకులకు, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయికం అన్నారు. YS చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రత్యేక తెలంగా ఏర్పాడ్డాక కూడా ఉపయోగపడుతున్నాయని అన్నారు. దేశంలో సంక్షేమ కార్యక్రమాలపై YS తనదైన ముద్రా వేశారని, తమ ప్రభుత్వం ఇస్తామన్న ఆరు హామీలకు కూడా నాటి YS అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే స్ఫూర్తి అని అన్నారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాటాడుతూ, YS రాజశేఖర్ రెడ్డి నాడు చేపట్టిన అవుటర్ రింగు రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం లాంటి పలు ప్రాజెక్టులు నేడు రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాదించేందుకు దోహద పడుతున్నాయని అన్నారు.

అంతకు ముందు, హైదరాబాద్ పంజా గుట్ట సెంటర్లోని YS విగ్రహానికి ముఖ్యామంత్రి పూల మాల వేసి నివాళి అర్పించారు. అలాగే, మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన YS ఫోటో ఎక్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం ప్రారంభించారు. ఉప

ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, YS స్నేహితులు పార్లమెంటు మాజీ సభ్యులు KVP రామచంద్ర రావు, పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

(MSL)

TS RAINS

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రేపటి నుండి మూడు రోజులు పలు జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కాగా నిన్న అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లా చాప్రాలో 4.5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపింది.

(PN)

WEB OPTIONS

తెలంగాణలో తొలి విడత ఇంజనీరింగ్ సీట్ల వెబ్ ఆప్షన్ల ప్రక్రియ నేటి నుండి ప్రారంభమై, ఈ నెల 15 వరకు కొనసాగుతుంది. మొత్తం 173 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 98,296 సీట్లు ఉన్నాయి. వీటిలో కన్వీనర్ కోటా సీట్లు 70,307 అందుబాటులో ఉన్నాయి. పలు కాలేజీలు కొన్ని బ్రాంచీల్లో సీట్లను పెంచుకొనేందుకు AICTE అనుమతి పొందడంతో రెండు, మూడు విడతల కౌన్సిలింగ్ వరకు సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలియచేశారు.

(PN)

Kodelu Distribution

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో కోడెదూడెల పంపిణీని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. గోశాలలో సామర్థ్యానికి మించి కోడె

దూడెలు, ఆవులు పేరుకుపోయాయి. వాటికి వ్యాధులు సంక్రమిస్తాయని భావించిన యంత్రాంగం కలెక్టర్ ఆదేశాలతో రైతులకు కోడె దూడెల పంపిణీకి శ్రీకారం చుట్టారు. గోశాలలో 500 కోడెలు ఉండడానికి సౌకర్యాలుండగా, ప్రస్తుతం 1800 వరకు ఉన్నాయి. 511 మంది రైతులకు రెండు కోడెల చొప్పున పంపిణీ చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

(PTC)